# నీకు నీపై విశ్వాసమే భగవద్విశ్వాసము

**విలువలేని ఇనుపపెట్టె ఈ దేహంబు**
**పెట్టెలోన నగలు పెట్టినట్లు**
**దేహమందు ఆత్మదేవుడుండెను సుమీ**

పెట్టె ప్రధానము కాదు. లోపల పెట్టే విలువ కలిగిన వస్తువుల నిమిత్తమై ఈ పెట్టెను మనం కాపాడుకోవలసి వస్తుంది. జీవితం చాలా విలువైనది. చాలా పవిత్రమైనది. జీవించతగినది. ఇట్టి మానవ జీవితాన్ని ఏ విధముగా మనం నడుపుకోవాలి ఏవిధముగా మనం పోషించాలి. ఏవిధముగా మనం జీవించాలి అనే సత్యాన్ని ఈనాడు మానవుడు విస్మరించాడు. దేహసంబంధమైన సుఖశాంతులు, భోగభాగ్యములు నిమిత్తమై మానవుడు ప్రాకులాడుతున్నాడే గాని ఆత్మసంబంధమైన సద్గుణములను సదాలోచనలను, సచ్చింతనలు, సత్ప్రవర్తన నిమిత్తము ఏమాత్రము యోచించటం లేదు.

విద్యార్థులారా! మొట్టమొదట మనం నేర్చుకోవలసింది what is the purpose of life? ఈ జీవితంయొక్క ఉద్దేశ్యం ఏమిటి?

**ఆహార నిద్రాభయమైథునాని సామాన్య మేతత్పశుభిర్నరాణం**
**జ్ఞానం నరాణామధికం విశేషః జ్ఞానేనశూన్యః పశుభిస్సమానః**

మానవునకు, పశుపక్ష్యాది మృగాదులకు ఆహార నిద్రభయము, ఆకలి ఈ desires సామాన్యంగా ఉంటాయి. ఇంక మానవుడు 'జంతూనాం నరజన్మ దుర్లభమ్' ఈ మానవ జన్మ దుర్లభం అనుటలో ఏమిటి ఉద్దేశ్యము? ఇక్కడ జ్ఞానమే మనిషికి చాలా విలువైనది. చెఱకుగడ, వెదురు కఱ్ఱరెండూ చూడటానికి ఒక్కలాగానే ఉంటాయి. కాని sugar caneలో juiceకి వెల ఇస్తారు. ఈ bamboo stickకి పొడుగు, లావుకి వెలయిస్తారు. మనిషికి ఎక్కడ

srisathyasaivachanamrutam

విలువ? కేవలం ఆకారానికి అందానికి ఒడ్డు పొడుగు, లావు దీనికి కాదు విలువ. కాని మానవుని గుణమునకు విలువ. కాని ఈనాటి మానవునిలో గుణమనేది శూన్యమైఉంది. అది లేకపోవటం చేతనే మానవుడు మానవుడనిపించుకోలేకపోతున్నాడు.

ఆకార మానవుని వలన లోకానికేమాత్రం ఉపయోగం లేదు. ఆచార విచార మానవులు కావాలి. ఎన్ని గ్రంథములో చదువుతున్నాము. ఎన్ని విషయాలో మనము తలలో చేర్చుకుంటున్నాము. చేర్చుకొని ప్రయోజనం ఏమిటి? ఒక చిన్న ఉదాహరణము. పెద్ద లైబ్రరీ రూముకి వెళ్ళారు. ఆ లైబ్రరీ రూమ్‌లో ఎన్నిగ్రంథములో ఉంటున్నాయి. ఎన్ని విషయములో ఉంటున్నాయి కాని ఆ భవనానికి ఏమాత్రం ఆ గ్రంథముల విషయం తెలియదు. లైబ్రరీ రూమ్‌ని యేదైనా ప్రశ్న వేస్తే ఒక్కదానికైనా జవాబు చెప్పదు. అదేవిధముగా మన బ్రైన్ పెద్ద లైబ్రరీ రూమ్ అయిపోయింది. లోకములో విషయాలన్నీ చేర్చుకుంటున్నాము. కానీ అనుభవములో చూస్తే మాత్రము ఏమాత్రం మనకర్థం కావటం లేదు. కనుక మానవత్వంలో ఉండిన ఒకటి రెండు విషయాలయినా ఆచరణలో పెట్టినప్పుడే మనకు ఫలితము లభిస్తుంది. ఆచరణ లేనటువంటివి ఎన్ని తెలుసుకున్నా యేమి ప్రయోజనం? నేను అప్పుడప్పుడు చెబుతూ ఉంటాను.

**పంటపండని భూమి పది ఎకరములేల**
**కొంచెమైనను చాలు మంచిభూమి.**

అదేవిధముగా ఉపయోగకరమైన విషయాలు ఒకటి రెండు మనం తెలుసుకుంటే చాలు.

జీవితం చాలా విలువైనది. అందులో మానవ జీవితమనేది మరింత ఉత్కృష్టమైనది. సౌశీల్యమైనటువంటిది. అట్టి మానవతా జీవితాన్ని మనం వ్యర్థం చేసుకోరాదు. పునరపి మరణం పునరపి జననం అనేది లేకుండా చూసుకోవాలి. ఒక్కతూరి ఈ జగత్తుకు మనం వచ్చాము. ఈ జగత్తులో ఉన్న విషయాలన్నీ చక్కగా తెలుసుకున్నాము. ఇంక చాలు ఈ జగత్తు. ఈ విధమైన సంతృప్తి ఈ మానవునిలో అభివృద్ధి కావాలి. తిరిగిరావటం, తిరిగి చూడటం ఈ విధమైన జీవితం అర్థంలేని జీవితం. ఈనాడు ఒక న్యూస్‌పేపరు వచ్చింది. ఈ న్యూస్ పేపర్ బాగా చదివాము. Tomorrow అది waste paper అయిపోయింది. Waste paper

sri sathyasai vachanamrutam

తిరిగి చూడటం అనేది ఎంత waste. కనుక ఈ జగత్తంతా ఒక న్యూస్ పేపర్ లాంటిది. ఒక్క తూరి news paperని చదివేశాము. Next అది ఒక waste paper. ఆ waste paper భావమే వైరాగ్యము. ఎంతకాలం చూసినా ఇంతే కదా! ఎన్ని వర్షములు మనము అనుభవించినా ఇంతేకదా. Oceanలో ఉండే ఒక్క drop waterని మనం నాలుకపైన వేసుకుంటే ఎంత రుచియో ocean అంతా అదేరుచి. కనుక ఒక్కతూరి మనము అనుభవిస్తే చాలు ఈ జగత్తు. కనుక ఈ జగత్తుయొక్క తత్త్వమును మనం అర్థము చేసుకోవాలి.

**స్వప్రయోజనమును మరిచిపోండి**

మన చదువులు సంధ్యలు ఇవన్నీ ఒక జీవనోపాధి నిమిత్తమై గావించాలి. ఈనాటి బాలబాలికలే భవిష్యత్తులో పౌరులు. ఈ పౌరులయొక్క ప్రవర్తనే దేశమuయొక్క మంచి చెడ్డలు. దేశమంటే ఒక రూపమైనది కాదు. మానవ సమాజముయొక్క ప్రవర్తనలే దేశముయొక్క మంచి చెడ్డలకు మూలకారణం. కనుక దేశముయొక్క మంచి చెడులన్నీ విద్యార్థులయొక్క తలవ్రాతపై ఆధారపడి ఉంటుంది. ఈనాటి స్టూడెంట్స్ మంచి వారైతే దేశము మంచిదిగా ఉంటుంది. ఈనాడు దేశము సరిగా లేదంటే విద్యార్థులు మంచిగా లేరని అర్థము. కనుక మనం దేశముయొక్క కళ్యాణాన్ని, దేశముయొక్క శ్రేయస్సును ఆశించేవారుగా విద్యార్థులు తయారు కావాలి. సమాజముయొక్క శ్రేయస్సు విద్యార్థుల లక్ష్యముగా ఉండాలి. కేవలం స్వార్థ స్వప్రయోజనాలతో నిండి ఉండరాదు. ఈ స్వార్థమనే దానిని నాశనం చెయ్యాలి. స్వప్రయోజనాన్ని మర్చిపోవాలి. సమాజ క్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. అదియే విద్యార్థులు ముఖ్యంగా తెలుసుకోవలసిన విషయం.

ఈనాటి చదువులన్నీకూడా కేవలం తెలివితేటలనే పెంచుతున్నాయి కాని గుణమును పెంచటం లేదు. ఈ తెలివితేటల వలన వచ్చిన ప్రయోజనం ఏమిటి? ఈ తెలివితేటలౌక యుక్తిగా ప్రవేశపెట్టి తద్వారా భుక్తిని సంపాదించుకుంటున్నారు. కాని ఇది మనకు ప్రధానము కాదు. ఒక జానెడు పొట్టనింపుకునే నిమిత్తమై ఇన్ని శ్రమలు పడవలసిన అవసరము ఏమిటి?

**జానెడు పొట్ట నింపుకొన చిక్కుల నొందుచు కోటి విద్యలన్**

**పూనిక మీర నేర్చి పరిపూర్ణ సుఖంబును పొందలేక ఈ**
**మానవ జాతి దుఃఖముల గ్రుగ్గగనేటికి శ్రీపరాత్పరున్**
**ధ్యానము చేయు భక్తులకు దారిని చూపక యున్న మానవా!**

**పుస్తకముల్ పఠించితిని పూర్తిగ జూచితి సర్వశాస్త్రముల్**
**నిస్తులమైన విద్యలను నేర్చితినంచును గర్వమెందుకో**
**హస్తయుగంబు మోడ్చి పరమాత్ముని భక్తితొ కొల్వలేని ఈ**
**ప్రస్తుత విద్యలన్ని యతిరంబులు నిష్ఫలమౌను మానవా!**

పుస్తకము మస్తకము ఒక్కటిగా ఉంటున్నాయి. పుస్తకములోనిదంతా మస్తకంలో చేర్చటం, మస్తకములోనిదంతా పుస్తకంలో చేర్చటం. ఇదే ఒక విద్య అయిపోయింది. గ్రంథములో ఉన్నదానినంతా కంఠస్థము చేయటం. ఈ కంఠస్థము చేసినదానిని examination hallకి పోవటం ఆ పేపర్‌లో గుమ్మరించటం. తిరిగి empty headలో ఇంటికి రావటం. కడకు you become empty headed. ఈ empty headతో మనం ఏమి చేయగలము. మన headను సద్గుణములతో నింపుకోవాలి. అప్పుడే జీవితం సార్థకమవుతుంది.

**ఏమిలేని బుఱ్ఱలోన**
**ఏమైనను చేర్చవచ్చు**
**ఏమేమో నిండియున్న**
**తలబుఱ్ఱది ఖాళియగునా**
**తలబుఱ్ఱది ఖాళి గాక**
**ఇల సుకృతము నింప నగున!**

కేవలము చదువుకుంటున్నామంటే ఈ చదువు నిజమైన చదువుకాదు.

**పుట్టపై మర్దించిన పాము మరణమొందునా?**
**తనువును తాదండించిన విషయభోగములణగువా?**
**ఆకలి దప్పులు మానినంత ఆత్మజ్ఞాని తానగునా?**
**తానెవరో తెలియకున్న తత్వజ్ఞుడు తానెట్లగు?**

sri sathyasai vachanamrutam

## నేను ఎవరు? అనేది విచారణ చేయండి

నేను ఎవరు అనే విషయాన్ని గుర్తించాలి. అనగా నేను ఫలానావాడిని అని నీపేరు పెట్టి పిల్చుకుంటున్నానేగాని నీవెవరు? నాపేరు ఇది. ఈ పేరు ఎవరు పెట్టారు. తల్లితండ్రులు పెట్టారు. ఈ దేహము ఎవరిచ్చారు. తల్లిదండ్రులు ప్రసాదమే ఇది. కానీ నీవెవరు? నాపేరు ఇది. ఈపేరెవరు పెట్టారు? తల్లిదండ్రులు. ఈ దేహమెవరిచ్చారు? తల్లిదండ్రులు ప్రసాదమే ఇది. కానీ నీవెవరు? ఈ దేహము నేనుకాదు. ఈ మనసు నేనుకాదు. ఈ బుద్ధి నేనుకాదు. ఈ చిత్తము నేనుకాదు. ఈ అంతఃకరణ నేను కాదు. కాబట్టి ఇవన్నీ నావి. నావి. My mind my బుద్ధి, my చిత్తము, But who am I నీవు ప్రత్యేకంగా ఉన్నావు. అదే నీ omnipresent ఆత్మ. ఈ ఆత్మయే bodyలో మనసులో, బుద్ధియందు, చిత్తమునందు, అంతఃకరణయందు అన్నింటియందు ఇది ఒక ప్రజ్ఞాన స్వరూపమై ఉంటున్నది. constant integrated awareness. అదే అది మనమై ఉంటున్నాము. దీనినేమాత్రం త్యజించటానికి వీలుకాదు. చలించటానికి వీలుకాదు. ఇదే consciousness. ఈ consciousness నుండి conscience వచ్చింది. కాని conscious నుండి consciousness వచ్చింది. ఈనాడు ప్రతి మానవుడుకూడా conscious లో ఉన్నాడుగాని consciouness గురించి యోచించటం లేదు. Conscious కు two senses. అదియే the one you think you are. That is conscious. The one others think you are that is conscience. The one you really are this consciousness. ఇదే మనం తెలుసుకోవలసినది. That is light. I am in the light - This is conscious. The light is in me. అది conscience. I am the light. consciousness. దీనినే బైబిల్‌లో I am the messenger of God. You are all messengers, not misingers. messengers means భగవంతుని దూతలు.

భగవంతుని విషయమును లోకమునకు చాటే నిమిత్తమై వచ్చిన ప్రతివాడూ యీ సత్యమును గుర్తించాలి. కనుకనే మొట్టమొదట messenger. Messenger అనగా God seperate. I am the messenger of God. కాని నేను దేనికోసం వచ్చాను? God యొక్క విషయాన్ని బయట చాటే నిమిత్తమై వచ్చాను. God తత్వాన్ని గుర్తించినప్పుడే

sri sathyasai vachanamrutam

నేను ఈ message ని చక్కగా పెంచవచ్చును అని విచారణ చేశాడు. అంతాసాధన చేసికడపటికి no, no... I am the son of God అన్నాడు. Son of God అంటే relationship చేరిపోయింది. Father and son relation. Father బింబము son ప్రతిబింబము. Reaction, reflection, resound. అంతా father యొక్క ఇది. క్రమక్రమేణా I and my father are one. That is consciousness.

దీనినే వేదాంతిక పరిభాషలో అద్వైతము, ద్వైతము, విశిష్టాద్వైతము అద్వైతము చాలా ప్రధానమైనది. ఇందులోపలనే విశిష్టాద్వైతము, ద్వైతము చేరి ఉంటాయి. కనుక ఏది అద్వైతము? దీనికొక చిన్న example. Here is milk. ఈ milkని తోడు వేసి curdగా చేసుకున్నాము. తరువాత దానిని చిలికినాము. దానిలో butter వచ్చింది. Butterని వేరు చేశాక మజ్జిగ వచ్చింది. కాబట్టి milk నుండి butter, butter milk వచ్చింది. ఏ butter ఏ butter milk నుండి వచ్చిందో ఆ butter తిరిగి butter milkలో లీనం కావటానికి వీలులేదు. ఏ పాలనుండి వచ్చిందో ఆ పాలలో తిరిగి చేరదు. ముక్కలు ముక్కలుగా చేసినాగాని అలాగే నిలుస్తుందిగాని మెర్జ్ కాదు. కనుక ఈ అద్వైతమునుండే వచ్చింది ఈ విశిష్టాద్వైతమనే బటర్. ఈ విశిష్టాద్వైతమనే బటర్ చేరాక ద్వైతమనే బటర్ మిల్క్ మిగిలిపోతుంది. కాబట్టి బటర్, బటర్‌మిల్క్ రెండు మిల్క్ నుండే వచ్చాయి. కాబట్టి మిల్క్ అద్వైతము. బటర్ విశిష్టాద్వైతము. బటర్ మిల్క్ ద్వైతము. అన్నీ చేరి ఒకే గమ్యము. దీనిని మీరు చక్కగా గుర్తించాలి.

మీరు హాలీడేస్‌లో ట్రైన్‌లో ప్రయాణమై పోతున్నారు. ఒకరు మొదటి తరగతి టికెటు తీసుకున్నారు. ఒకరు రెండవ తరగతి టికెట్ తీసుకున్నారు. ఒకరు మూడవ తరగతి టికెట్ తీసుకున్నారు. కాని 3వ తరగతి టికెట్ తీసుకున్నవాడు కూర్చొనటానికి సీటు లేక చాలా కష్టపడుతున్నాడు. 2వ తరగతి టికెట్ వానికి కొంత స్థలము చిక్కింది. మొదటి తరగతి టికెట్‌వాడు మంచి సౌకర్యముగా ఉంటున్నాడు. ఈ comfort, discomfort అంతా ఎంతసేపు. Travel చేసేంతవరకే. Station ఒక్కటే. ఈ journeyలో కొంతశ్రమపడవలసి వస్తుంది. కాని ఈ ప్రయాణం అనేటువంటిది మన జీవితం. కష్టములు, నష్టములు, దుఃఖములు, విచారములు అన్నీ వస్తుంటాయి. ఈ టిక్కెట్టువల్ల నాకీశ్రమ వచ్చింది. మొదటి

srisathyasaivachanamrutam

తరగతి టికెట్టు తీసుకుని ఉంటే నాకీ శ్రమ వచ్చేదికాదు కదా! ఈ Ist class Gods grace. కాబట్టి ఆ Gods grace ఎలా వస్తుంది. మనం సాధన చేస్తేనే ఆ గ్రేస్ అనేది వస్తుంది. నీవు టిక్కెట్టు డబ్బు ఇస్తేనే కదా నీకు టిక్కెట్టు ఇస్తాడు. ఏదైనా షాపుకి వెళ్లి మనం ఒక ఐదురూపాయలు వాడి ముఖాన కొడితే వాడొక హ్యాండ్ కర్చీఫ్ మన ముఖాన కొడ్తాడు. ఏదైనా ఒకటి ఇస్తేనే ఇంకొకటి పొందగలము. ఒకదానిని త్యాగము చేయకుండా రెండవ దానిని పొందటానికి వీలులేదు. దుష్ట గుణములు మనం త్యాగం చేసినప్పుడే సద్గుణములు మనం అందుకోవటానికి వీలవుతుంది. అశాంతిని మనము త్యాగము చేస్తేనే శాంతిని పొందటానికి వీలవుతుంది.

ఇంకొక ఉదాహరణ. ఇప్పుడు మన ప్రయాణాలెలా ఉన్నాయంటే, కర్మమార్గము, ఉపాసనా మార్గము, జ్ఞాన మార్గము, ఇది ఎలా ఉందంటే మనము ట్రైన్‌లో ప్రయాణం చేస్తున్నాము. బెంగుళూరులో ఎక్కి బొంబాయి పోవాలనుకున్నాము. ఆర్డినరీ ట్రైన్‌లో ఎక్కితే గుంతకల్‌లో ట్రైన్ మారాలి. మన లగేజీనంతా తీసుకొని మనం ట్రైన్ మారాలి. ఇంకో ట్రైన్ మనం కాచ్ చేయాలి. ఈశ్రమంతా పడవలసి వస్తుంది. కర్మమార్గంలో, కర్మ మార్గము ordinary train travel. ఇంక భక్తి మార్గము ఎలాంటిదంటే through carriage. ఈ carriage మధ్యమధ్య ఇంకొక trainకి attach చేస్తారు. అయితే మనం మారనక్కరలేదు. ఐతే through carriage మనకు seat చిక్కాలి. Through carriage వాడే తీసుకుని పోయి ఇంకొక దానికి అతికిస్తాడు. అది భక్తిమార్గము, through train అది జ్ఞానమార్గము. Through carriage భక్తి మార్గము. Ordinary train travel కర్మ మార్గము.

కనుక మనం ఈ జ్ఞానము, భక్తి, కర్మ ఈ మూడింటియందు చేరేగమ్యం ఒక్కటే. ఐతే మధ్యలో కొన్ని శ్రమలకు మనము ఓర్చుకోవలసి వస్తుంది. కొన్ని బాధలను మనము ఎదుర్కోవలసి వస్తుంది. ఆ ఎదుర్కోటానికే కొంతధైర్య విశ్వాసాలు మనకు ఉండాలి. ఆ విశ్వాసమే Self confidence. ఈ self confidence ఉన్నప్పుడే self satisfaction. ఈ self satisfaction వచ్చినప్పుడే self sacrifice. ఈ self sacrifice చేసినప్పుడే self realisation. మొదట self confidence నుండి నీవు start కావాలి. Con-

sri sathyasai vachanamrutam

fidence లేకపోతే దేనినీ మనం సాధించలేము. కనుక మొట్టమొదట faith, faith, faith is yourself is faith in God. This is the secret of greatness. అది మీరు తెలుసుకోండి.

sri sathyasai vachanamrutam